# ఓటరు జాబితాలో లోటుపాట్లను సవరించాలి

## • జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ భారతి హోలీకేరి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 13: పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని ఆర్వోలు, ఈఆర్వోలు ఫామ్-7, 8 దరఖాస్తులను పరిశీలించాలని కలెక్టర్ భారతి హోలీకేరి ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికలు, ధరణి, జీవో 59 తదితర అంశాలపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ శాతం తగ్గినందున ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబితాలో లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలన్నారు. జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలించాలని, డ్యూప్లికేట్లు లేకుండా చూడాలన్నారు. ఫామ్-8 ద్వారా మార్పులు చేయాలని సూచించారు. 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో ధరణికి సంబంధించిన దరఖాస్తులు అధికంగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని, మరోసారి తప్పులు దొర్లకుండా చూసుకోవాలన్నారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాల్లో జీవో 59 కింద రెగ్యులరైజ్ చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, తప్పుడు చేసినట్టు తన దృష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి కృషి



అన్నదాన సత్రం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య

షాబాద్, డిసెంబర్ 13: దేవాలయాల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ మల్లన్న దేవాలయం ఆవరణలో రూ.10లక్షల సొంత నిధులతో చేపడుతున్న అన్నదాన సత్రం నిర్మాణం పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లన్న దేవాలయం వద్ద అన్నదాన సత్రం లేకపోవడంతో భక్తులకు అన్నదానం చేసే సమయంలో ఇబ్బందులు పడుతున్న సందర్భంగా తన సొంత ఖర్చులతో సత్రాన్ని నిర్మాణం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగం శ్రీనివాస్, గ్రామస్తులు మీసాల యాదయ్య, గోవర్ధన్ రెడ్డి, మల్లారెడ్డి, రాజేందర్, నారాయణ, అంజయ్య, అనువర్ధన్‌రెడ్డి, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### గోవిందాయిపల్లిలో..

కడ్తాల్ : సమాజంలో ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని గోవిందాయిపల్లి తండా సర్పంచ్ రాములునాయక్ అన్నారు. బుధవారం గోవిందాయిపల్లి తండా గ్రామ పంచాయతీలో రతన్‌స్వామి అందించిన రూ.4 లక్షలతో చేపట్టిన కోట మైసమ్మ ఆలయం, గదులు, సర్పం చ్ రాములు అందించిన రూ.2 లక్షలతో చేపట్టిన ధ్వజస్తంభం, వాటర్ ట్యాంక్ నిర్మాణాలకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో రమేశ్‌స్వామి, సాయిలాల్, శంకర్, మధూల్, మల్లేశ్, భాస్కర్, లక్ష్మణ్, పూజారి కిరణ్, మల్లేశ్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: RANGAREDDY DISTRICT AT : CHEVELLA**
I A No. 1827 OF 2023
IN
O. S. No. 160 OF 2020
Between:
Smt. Ch. Laxmi & Others ... PETITIONERS/PLAINTIFFS
AND
Smt. Ch. Parvatamma & Others ...RESPONDENTS/DEFENDANTS D3 to D5, D8, D12, & D13
**NOTICE**
To.
01. M/S Place Construction Private Ltd, Rept by Harpreet Sing Chhabra S/o Late. Indrajit Sing Chhabra, aged about 68 Yrs., Occ: Business, R/o H. No. 5-9-22/23a, Adarshnagar, Hyderabad. (D3)
02. Syed Abdul Majid S/o Abdul Omer, aged about 53 Yrs., Occ: Business, R/o H. No. 12-2-828/A/4/4,Amba Gardens Colony, Mehidipatnam, Hyderabad. 28. (D4)
03. Pumjala Yeshwanth S/o Late. BalaKistaiah, aged about 54 Yrs., Occ: Ex-IAF, R/o H. No. 9-1-43/12, Langer House, Hyderabad (D5)
04. Lingareddy Chencu Rami Reddy S/o Lingareddy Buchi Reddy, aged about 46 Yrs., Occ: Business, R/o 201, Sarada Residency. Opp lic CCS Nagar, Dargamitta, SriPotti Sriramulu NLR District, AP. Moinabad Mandal, RangaReddy District. (D8)
05. Devara Venkat Reddy S/o D. Ranga Reddy, aged about 40 Yrs., Occ: Agriculture, R/o H.No.7-99, Reddy Colony, Chevella Village, Chevella Mandal, RangaReddy District. (D12)
06. Mohd AbdulGhani S/o Late. Abdul Ghouse, aged about 45 Yrs., Occ: Business, R/o H. No. 13-6-826/16, Moghal Nagar-2, Karwan, Hyderabad. (D 13)
Sir
Please take notice that the Petitioner herein filed the above said OS No. 160/2020 against you under suit for partition and separate possession plaint filed u/sec.26 order vii rules 1 & 2 of C.P.C. and the same is posted 18-12-2023 for your appearance.
Hence please make it convenient to appear before the above Hon'ble Junior Civil Judge Chevella court, Rangreddy District on 18-12-2023 at 10-30 A.M. failing which the matter will be decided in your absence as per law.
// By order of Court/
**B.MALLESH GOUD**, Advocate,
Chevella, Ranga Reddy District. Cell No. 9989430438

**BEFORE THE ADMINISTRATOR GENERAL STATE SUCCESSION COURT (For the States of TELANGANA) (Testamentary & Intestate Jurisdiction) AT HIGH COURT, HYDERABAD (DISTRICT JUDGE CADRE) CA No. 39 of 2023**
Between:
1) Smt.Thabitha Lavanya Upputerla, W/o. U. Srinu D/o. Late T.A. Sunith Kumar
2) Smt. Thaloori Tharitha Kalyani D/O. T.A. Sunith Kumar ....Petitioners
AND
All concerned ...Respondents
**NOTICE**
The above named Petitioner / Petitioners have filed the above C.A. for grant of Succession Certificate / Letter of Administration U/s. 29 of the Administrator General Act, 1963 for an amount of Rs.9,20,000/- for open Plot admeasuring 400 Sq. yards Survey No. 32/AE and 43/E situated Ramdaspally Village, Ibrahimpatnam Mandal. R.R. District. Transfer standing in the name of the deceased Late Mrs. Dara Ruth Rehana W/o. Late Mr. Sunith Kumar, died on 23-07-2020 to be effected by the Respondents. The said C.A. Stands posted on 05-01-2024 11:00 A.M. if anybody have got any objection for grant of the above relief in favour of the said Petitioner/ Petitioners they may file their objections before the under signed on the said date. Otherwise the matter will be heard and decided as per the Rules.
By Order of the
Administrator General Court
Sd/- **Sri G. JONATHAN**
Advocate for the Petitioners
R/o. H.No. B-440, Phase-II,
Vanasthalipuram, Hyderabad-500 070
**Cell No. 9618223359**

### రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

కొత్తూరు, డిసెంబర్ 13: నూతనంగా పాస్ పుస్తకాలు పొందినవారు రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఏఈవో అనిత బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అందుకోసం పట్టాదారు పాస్‌పుస్తకం జిరాక్స్, బ్యాంకు ఖాతా జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్‌ను వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఇవ్వాలన్నారు.

### ముఖద్వార పనులకు శంకుస్థాపన

అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 13 : మండలంలోని కవాడిపల్లి సర్పంచ్ దూసరి సుజాతయాదయ్యగౌడ్ సొంత నిధులతో నిర్మిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముఖద్వార నిర్మాణ పనులకు బుధవారం వారు పాలకవర్గ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు బొడిగె రమేశ్‌గౌడ్, ఎల్లారెడ్డి, గిరిబాబు, కొండల్‌గౌడ్, కృష్ణగౌడ్, బుచ్చమ్మ, శారదమ్మ, పంచాయతీ కార్యదర్శి రమేశ్, బిల్‌కలెక్టర్ హరినాథ్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, బాల్‌రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇస్తేమా నిర్వహణకు రూ.2.45 కోట్లు



జీవో కాపీని మైనారిటీ వెల్ఫేర్ సెక్రటరీ ఉమర్ జలీల్ నుంచి అందుకుంటున్న ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి, మైనారిటీ నాయకులు

పరిగి, డిసెంబర్ 13 : పరిగి పట్టణ శివారులో జనవరి 6, 7, 8 తేదీల్లో జరిగే ఇస్తేమా నిర్వహణకు సంబంధించి సదుపాయాల కల్పనకు ప్రభుత్వం నుంచి రూ.2.45 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి నిధులు మంజూరు చేయించడంతోపాటు మైనారిటీ వెల్ఫేర్ సెక్రెటరీ ఉమర్ జలీల్ ద్వారా జీవో జారీ చేయించినట్లు తెలిపారు. ఇస్తేమా నిర్వహించే స్థలంలో మంచినీటికి సంబంధించి సంపు నిర్మాణం, ఇతర పనులకు రూ.85 లక్షలు, పైపులైన్ నిర్మాణానికి రూ.68 లక్షలు, రోడ్డు నిర్మాణం, పార్కింగ్ ఏర్పాటు కోసం రూ.40 లక్షలు, నిరంతర విద్యుత్ సరఫరా కోసం ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఇతర పనులకు రూ.48.35 లక్షలు, నిర్వహణ పనులకు సంబంధించి రూ.4.58 లక్షలు మంజూరయ్యాయని చెప్పారు. కార్యక్రమంలో భాషా మిహియొద్దీన్, కొడంగల్ మైనారిటీ నాయకులు యూసుఫ్, పరిగి మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహ్మద్ రఫీ, అంజద్‌ఖాన్, మిర్జా కైసర్ బేగ్, వాజిద్, షకీల్, కరీంసాబ్ తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రకు ఘన స్వాగతం



సైకిల్ యాత్రికులకు స్వాగతం పలుకుతున్న ఏసీపీ భీంరెడ్డి, సీఐ మన్మోహన్ తదితరులు

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 13: ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ ముగ్గురు మాజీ సైనికులు అయోధ్య నుంచి శ్రీలంక వరకు చేపడుతున్న సైకిల్ యాత్ర బుధవారం పెద్దఅంబర్‌పేటకు చేరుకున్నది. వీరికి వనస్థలిపురం ఏసీపీ భీంరెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ సీఐ మన్మోహన్‌యాదవ్ తదితరులు స్వాగతం పలికారు. శాలువాలతో సత్కరించారు. మహారాష్ట్రలోని నాసిక్‌కు చెందిన మాజీ సైనికులు నిత్యం 100 నుంచి 150 కిలోమీటర్ల మేర యాత్ర చేపడుతున్నట్టు పేర్కొన్నారు.

# ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ శాఖ కీలకం

మాదాపూర్, డిసెంబర్ 13 : భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం అత్యంత ముఖ్యమైనదని, భారత ప్రభుత్వం రైతులకు చేయూతనందించేందుకు అనేక పథకాలతో పాటు మొక్కల ఆరోగ్యం, మానవ ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నదని ఎన్ఐపీహెచ్ఎం (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్), వ్యవసాయం, రైతు వెల్ఫేర్ విభాగం డీజీ డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ అన్నారు. మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో బుధవారం నిర్వహించిన బయో అగ్రి 2023 ఎక్స్ పో కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సాగర్ హనుమాన్ సింగ్ హాజరై ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌కే మల్హోత్రా, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ ప్రవీన్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక మంది రైతులు తరతరాలుగా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న జనాభాకు సరిపోయే ఆహారాన్ని ఇవ్వాలనే ఉద్దేశ్యంతో గత 70 ఏండ్లుగా రసాయన ఎరువులను వేసి మట్టిని కలుషితం చేస్తున్నారని చెప్పారు. ఆరోగ్యకరమైన నేలను తిరిగిపొందడానికి ఎన్ఐపీహెచ్ఎం వద్ద రైతులకు శిక్షణ అందిస్తామని తెలిపారు. దేశవ్యాప్తంగా మొత్తం 58శాతం మంది నేరుగా వ్యవసాయం, అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్నారని, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ లెక్కల ప్రకారం 2020 నాటికి 2.78 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ భూములు సేంద్రియ సాగులో ఉన్నట్లు పేర్కొన్నారు. మన దేశంలో ఉన్నటువంటి వాతావరణం కారణంగా స్మార్ట్ వ్యవసాయంలో జీ-20 సదస్సులో ఇతర దేశాలతో పోల్చితే అబ్జర్వర్స్ రీసెర్చ్ ఫౌండేషన్ భారతదేశాన్ని మొదటి స్థానంలో నిలిపిందని డాక్టర్ ఎస్‌కే మల్హోత్రా అన్నారు. ఈ నెల 14వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 25 పైగా కంపెనీలు స్టాల్స్‌ను ఏర్పాటు చేసి వారి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నాయి. దేశ వ్యాప్తంగా 300పైగా పలు ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

### అక్రమ నిర్మాణాల కూల్చివేత



పసుమాములలో నిర్మాణాన్ని కూల్చివేస్తున్న సిబ్బంది

పెద్దఅంబర్‌పేట, డిసెంబర్ 13: ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే సహించేది లేదని అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ అధికారులు స్పష్టం చేశారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలోని పసుమాములతోపాటు మండలంలోని బాచారం గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో వెలిసిన అక్రమ నిర్మాణాలను బుధవారం ఆర్ఐ ఎండీ నిజాముద్దీన్ ఆధ్వర్యంలో సిబ్బంది కూల్చివేశారు. పసుమాములలోని 386 సర్వేనంబర్, బాచారంలోని 214 సర్వే నంబర్లలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేసినట్టు తెలిపారు.

### ఘనంగా శంకర్ భారత్ మహారాజ్ ఆరాధన కార్యక్రమం

మోమిన్ పేట, డిసెంబర్ 13 : ఎన్కతల గ్రామంలోని శనైశ్వర స్వామి ఆలయ సృష్టికర్త శంకర్ భారత్ మహారాజ్ ఆరాధన కార్యక్రమాన్ని బుధవారం ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఆరాధన కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని హనుమాన్ ఆలయం నుంచి శనైశ్వరాలయం వరకు ఆయన చిత్రపటాన్ని భజన ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో నరేందర్ తెలిపారు.

### లోక్ అదాలత్‌పై అవగాహన



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

కులకచర్ల, డిసెంబర్ 13 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో లోక్ అదాలత్‌పై గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులకు న్యాయవాదులు నరేంద్రయాదవ్, యాదయ్య యాదవ్, శివారెడ్డి, గౌస్ పాష, కోర్టు సిబ్బందితో కలిసి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి మాట్లాడుతూ.. చిన్న చిన్న తగాదాలతో సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు. ఈ నెల 30న పరిగిలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో లోక్‌అదాలత్ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రభూపాల్‌రావు, పాఠశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మి